అమెరికా తెలుగుసంఘం - అమృత్‌కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

# తప్పు

- యం.సి. శివశంకరశాస్త్రి

అందాక ఏదో ఆలోచిస్తూ కూర్చున్న ఇంద్రాణి మైక్రో బయాలజీ టెక్స్ట్‌బుక్ ఓపెన్‌చేసి బలవంతంగా అందులోకి దృష్టిసారించింది. కానీ మనసు పాఠ్యాంశంపై నిలకడగా ఉండటం లేదు.

ఈలోగా తన విధిని గుర్తుచేస్తూ శ్రావ్యంగా సవ్వడిచేసింది మ్యూజికల్ వాల్ క్లాక్.



అప్రయత్నంగా ఆ గడియారంకేసి చూసి "బాబోయ్! అప్పుడే అయిదయి పోయింది. కోర్టునుంచీ డాడీ ఇంకా ఇంటికి రానేలేదు. బేబీస్ డే అవుట్" మూవీ చూడాలని వారం రోజుల్లుగా పోరు పెడుతున్నాకూడా ఇవ్వాళా, రేపూ అంటూ కోర్టులో కేసుల్లా వాయిదా వేస్తూన్నాడేగాని సినిమా మాత్రం చూపించేట్టు లేదు. పైగా ఇక రేపే లాస్టడే" మనసుండబట్టక మనసులోని దాగిన మాటల్ని తనకు తానుగా వెళ్ళగక్కుకుంది.

ఈలోగా తల్లి పిలుపు వినిపించేసరికి ఆలోచనలకి అంతరాయం కలిగింది.

"అమ్మాయ్! ఏంటీ?... అంటూ ఎంచక్కా ఏవేవో పనులు పురమాయించి చెబుతూంటావుగాని, నాక్కూడా నువ్వైనా రామ్మా సినిమా చూసి వద్దామంటే ఆ ఇంగ్లీషు సినిమాలు నాకు పట్టవే తల్లీ! అని చేతులు కడిగేసుకున్నావ్. నాన్నేమో వాయిదాల మీద వాయిదాలేస్తూంటాడాయే. ఛీ! ఛీ!! ఓ సంబరం లేదు; ఓ ఇదీ లేదు" తల్లికి వినపడేలా గొణికింది.

"పని పురమాయించి చెప్పడానిక్కాదే నిన్ను పిలుస్తూంట. ఎల్లుండి నుంచి ప్రీ ఫైనల్స్ అన్నావ్ కదా టైమ్ వేస్టు చేసుకోకుండా ఆ టేప్‌రికార్డరు ఆఫ్ చేసి చదువుకోమని చెబుదామని పిలిచాను" కూతురి గొణుగులకు ప్రతిగా పలికింది కమలమ్మ.

"ఆ! ఆ!! అంతేలే... ఇరవైనాలుగు గంటలూ మీ ముందు కూర్చుని పుస్తకాల పురుగులా బుక్కు పట్టుకు తిరిగేస్తూండాలి. కానీ నా కోరిక మాత్రం తీర్చకండి" తల్లి మాటలకు చిరుకోపంగా బదులిచ్చింది ఇంద్రాణి.

ఈలోగా గుమ్మంముందు కారాగిన శబ్దం.

బిరబిరా కిటికీదగ్గరికెళ్ళి తొంగిచూసింది. లీడింగ్ క్రిమినల్ లాయరు కమలాకరరావుగారు కారుదిగి ఇంట్లోకి వస్తూండగా వెనకాలే ఫైళ్ళకట్టతో అయన్ను అనుసరించాడు గుమాస్తా గుర్నాథం.

"గోవిందా! గోవింద!! నాన్నగారి వాలకం చూస్తూంటే ఇవ్వాళంతా ఫుల్‌బిజీగా ఉండేట్టున్నారు. ఇప్పుడిక పిక్చర్ మాటెత్తానంటే చీవాట్లు తప్ప మరేమీ ఉండదు" గొణుక్కుని మళ్ళీ పాఠ్యాంశంపై చూపులు సారించింది.

మరో రెండు, మూడు నిముషాల్లో రావుగారు ఇంద్రాణీ చదువుకుంటూన్న గదిలోకెళ్ళి "కమలా! ఓసారిలారా!" ఇది పిలుపుకాదు, కేక.

ఏదో ఉపద్రవమొచ్చిపడిందనుకుని గబగబా వచ్చి ఏమిటన్నట్టు ప్రశ్నార్థకంగా భర్తకేసి చూసింది.

"ఇంతకీ నీ కూతురు ఆడదా? లేక గాడిదా?? కనుక్కోముందు."

"ఏమయింది డాడీ!" తండ్రి ప్రశ్నకు నివ్వెరపోయి అడిగింది. ఇంద్రాణి.

"ఏంటండీ! ఏమయిందీ?"

"దీన్నిలాగే వదిలేస్తే మనపరువు గంగలో కలిపేట్టుంది."

"విషయమేంటో చెప్పకుండా మీరు కేకలేస్తే నాకేమర్థమవుతుంది. చెప్పండి" భర్త మనస్తత్వం తెలిసిన కమలమ్మ లౌక్యంగా అడిగింది.

"ఇవ్వాళ మా ఫ్రెండొకతను కర్నూలు నుంచి వచ్చాడు. అతనికి తెలిసిన కెమిస్ట్రీ లెక్చరర్ ఒకాయన వీళ్ళ కాలేజీలోనే పనిచేస్తాడట. అతన్ని కలిసొద్దాం రమ్మని పిలిస్తే వీళ్ళ కాలేజీకి అతని వెంట నేను కూడా వెళ్ళాను. అతను అప్పుడే క్యాంటీన్ కెళ్ళాడని తెలిసి మేమక్కడికి వెళ్ళేసరికి నీ సుపుత్రిక క్యాంటీన్‌లో ఎవరో పోరంబోకు వెధవల మధ్య కూర్చుని వాళ్ళేస్తూన్న వెధవ జోక్స్‌కి పగలబడి నవ్వుతోంది. ఇంతకీ ఇది కాలేజీకి వెళ్ళేది చదువుకోవటానికా లేక ఇలా బరితెగించి తిరిగేందుకా?" పట్టరాని కోపంతో గర్జించాడు.

"డాడీ! మీరనవసరంగా...!"

"నోర్మూయ్! చేసిన నిర్వాకం చాలక బదులు చెబుతావా? మీ అన్నయ్యను చూసి నేర్చుకోవే! పై చదువుల కోసం వాడు అమెరికా వెళ్ళాడంటే మాకెంత గర్వంగా ఉందో తెలుసా? బిడ్డల్ని కన్నందుకు తల్లి దండ్రులకు కీర్తితెచ్చేలా ఉండాలిగాని పరువుతీసే విధంగా తయారవుతావా???" భర్తను సపోర్ట్‌చేస్తూ ఇంద్రాణి మాటల్ని మధ్యలోనే కట్‌చేసింది కమలమ్మ.

నాలుక కోసి పడేసినట్టయిపోయి గమ్మునుండిపోయింది ఇంద్రాణి.

తల్లిదండ్రులిద్దరూ కోపంగా ఆ గదిలోంచి వెళ్ళపోగానే ఒక్కసారిగా మంచంమీద పడిపోయి దిండులో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

"క్లాస్ అయిపోయాక ఫ్రెండ్సంతా కలిసి కాఫీతాగొద్దాం రమ్మంటే క్యాంటీన్ కెళ్ళాను. పక్క కుర్చీలో కూర్చున్న పవన్‌కుమార్ సరదాగా ఏవో జోక్స్ చెబుతూంటే విని నవ్వటం కూడా తప్పేనా? అవి వల్గర్ జోక్స్ కూడా కావే' జరిగిన విషయాన్ని మననం చేసుకుంది ఇంద్రాణి.

మర్నాడు కాసేపట్లో కూతుర్ని సముదాయించేందుకై కమలమ్మ గదిలో కొచ్చి ఏదో చెప్పబోయింది.

"ఇక నువ్వేం చెప్పకు. అన్నయ్యను గురించి గొప్పలు చెప్పావ్... ఏంటమ్మా వాడి గొప్ప? అమెరికా వెళ్ళాక వాడి చదువు సంధ్యలు గురించి ఒక్కసారయినా వివరించి రాశాడా?? ఎంతసేపూ తను, తనస్నేహితులు, అమెరికా వర్ణన, ఇండియాను తిట్టిపోయటం ఇదేగా ఆ దేశంలో మీ ముద్దుల కుమారుడి చదువు. అంతెందుకు.. మొన్నటి ఉత్తరంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా తన గరల్ ఫ్రెండ్స్‌కి బహుమతి ఇచ్చి వాళ్ళని ఆశ్చర్యంలో ముంచెత్తేందుకు పది డజన్ల చేతి గాజులు పంపమని ఉత్తరం.రాయగానే నువ్వూ నాన్నా, బజారుకెళ్ళి స్పెషల్ క్వాలిటీ గాజులు కొనుక్కొచ్చి జాగ్రత్తగా పార్శెలు చేసి పంపారే ఇదేనా వాడి చదువు?... చెప్పమ్మా... చెప్పు?" తల్లిని నిలదీసి అడిగింది.

ఆ రాత్రి రాజీపడకుండా అలిగి భోంచేయకుండా పస్తు పడుకుంది.

ఉదయం లేచేసరికి పొద్దు బారెడెక్కింది. తల్లి ఓ పక్క గొణుగుతూన్నా లెక్క చేయకుండా గబగబా తన పనులన్నీ అవజేసుకుని చెప్పా చెయ్యక కాలేజీకెళ్ళిపోయింది.

అప్పటికే మైక్రోబయాలజీ క్లాస్ మొదలయింది. అసలే ఆ లెక్చరర్ తలతిక్క మనిషి. మధ్యలో వెళ్తే నానా మాటలూ అంటాడమకుని వెళ్ళి లాన్‌లో కూచుని టెక్స్

## పరిచయం



పేరు : యం.సి. శివశంకర శాస్త్రి

జన్మస్థలం : అనంతపురం జిల్లాలోని 'మాముడురు' అనే చిన్న పల్లెటూరు.

ప్రస్తుతం : హైదరాబాద్‌లో డిప్యూటీ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాను.

చిన్నప్పట్నుంచీ బాలసాహిత్యం, వ్యాసరచనా వ్యాసాంగాల్లో ప్రవేశముండటం మూలానా నేను వ్రాసిన పలు అంశాలపై వందకు పైగా వ్యాసాలు అన్ని పత్రికల్లో ప్రచురింపబడ్డాయి. అచ్చయిన కథల సంఖ్య ఇరవై ఐదు.

1994లో దీపావళికి 'జాగృతి' పత్రిక నిర్వహించిన కథల పోటీలో 'దృష్టిదోషం' అనే నా కథకు తొలిసారిగా తృతీయ బహుమతి వచ్చింది.

నా కథలకు కన్సొలేషన్ బహుమతినిచ్చి ప్రోత్సహించిన 'అమృతకిరణ్' ఎడిటర్‌గారికి కృతజ్ఞతలు.

- యం.సి. శివశంకర శాస్త్రి

డ్రై ఇంజినీర్, బి - 205, హెచ్.యం.టి (పోస్ట్).
హైదరాబాద్ - 500 854.

బుక్ ఓపెన్ చేసింది.

"హాల్లో ఇంద్రాణీ! ఏంటీ క్లాసకు వెళ్ళలేదా నువ్వు?" అడుగుతూ ఇంద్రాణి ముందు కూచున్నాడు క్లాస్‌మేట్ శ్రీధర్.

"ఇంటినుంచి రావటం లేటయింది. క్లాస్ జరుగుతూండగా మధ్యలో వెళ్ళి డిస్టర్బ్ చేయటం ఎందుకులెమ్మనుకుని వచ్చి ఇలా కూచున్నాను... అద్సరేగాని నువ్వెందుకు వెళ్ళలేదు?" ఆ వెంటనే శ్రీధర్‌ని అడిగింది.

"బేబీస్ డే అవుట్ పిక్చర్ ఈ వేళ ఆఖరిరోజు కదా. వెళ్ళి చూసొద్దాం అనుకున్నాం. రఘురాం వస్తానన్నాడు. వాడు రాగానే ఇద్దరం కలిసెళ్ళి పిక్చర్ చూసి రావాలి" బదులు చెప్పాడు.

"ఈ విషయం మీ ఇంట్లో తెలిస్తే ఏమీ అనరా?" అమాయకంగా అడిగింది ఇంద్రాణి.

"మూవీకెళ్ళినట్టు తెలిస్తేగా ఏమయినా అనటానికి. ఒకవేళ తెలిసిందే అనుకో ఫ్రెండ్సంతా కలిసి వెళ్ళామని చెప్పేస్తాం" తేలిగ్గా చెప్పేశాడు శ్రీధర్.

"ఏమయినా మగాళ్ళకు మీకున్నంత ఫ్రీడమ్ ఆడపిల్లలకు ఉండదండీ బాబూ!"

"నాన్‌సెన్స్. తాతలనాటి మాటలు చెప్పద్దు. ఇందులో ఆడా, మగా తేడా ఏముంది? స్వేచ్ఛ అందరికీ సమానమే. కాకపోతే ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకో. మనం ఏదైనా తప్పుచేస్తే తప్ప ఇంకేదానికీ భయపడకూడదంతే" పుల్లవిరచినట్టనేసాడు.

అతని మాటలు రివ్వున బుర్రలోకి దూసుకుపోయాయి. ఉవ్వెత్తున కొంగ్రొత్త ఉత్తేజం ఎగిసిపడింది. ఇవ్వాళ వీళ్ళతోపాటు నేను కూడా వెళ్ళి పిక్చర్ చూసి రాలి.

ఓ నిర్ణయానికొచ్చి "నేను కూడా మీతో రావచ్చా?" అడిగింది.

"ఛలో!"

ఈలోగా రఘురాం రాగానే ముగ్గురూ కలిసెళ్ళి ఎన్నో రోజులుగా చూడాలనుకున్న "బేబీస్ డే అవుట్" సినిమా చూసొచ్చారు. మధ్యాహ్నం ఇంటికెళ్ళిన ఇంద్రాణిని అదోలా చూసింది అమ్మ.

"ఏంటమ్మా! అలా చూస్తున్నావ్?" చిరునవ్వు చిందించి అమ్మను అడిగింది.

"ఇవ్వాళ ఇంత త్వరగా వచ్చేశావేంటా అని ఆలోచిస్తున్నానే."

ఈ ప్రశ్నకు తగిన సమాధానం తనబుర్రలో అప్పుడే రెడీ చేసి పెట్టుకుంది ఇంద్రాణి.

"ఇంత తొందరగా వచ్చేశావేంటే?" అడిగిందీసారి.

"ఈరోజు మా క్లాస్‌మేట్స్ అంతా కలిసికట్టుగా క్లాసెగ్గొట్టి సినిమా కెళ్ళారు. నేను లైబ్రరీలో కూర్చుని ఇంపార్టెంట్ లెసన్సు రెఫర్ చేసుకుని వచ్చేశాను" బొంకేసింది.

"మంచి పని చేశావ్. సభ్యతా, సంస్కారాలు ఆడపిల్లలకు ఆభరణాలే పిచ్చితల్లీ. ఆఁ! ఉదయంనుంచీ ఉపవాస'మున్నావ్. భోంచేసి ప్రశాంతంగా చదువుకో" తల నిమురుతూ ఆప్యాయంగా అంది కమలమ్మ.

ఆ రాత్రిక భోజనానంతరం పడకగదిలో కూచుని ఏవో ఫైల్సు రెఫర్ చేసుకుంటున్నాడు కమలాకరరావు.

"ఏమండీ!" ఆయన పక్కగాచేరి మెల్లిగా పిలిచింది కమలమ్మ.

"ఏమిటే?" పరధ్యాన్నంగానే పలికాడు కమలాకరరావు.

## మీకు తెలుసా?

కుటుంబ నియంత్రణ దంపతుల విషయంలో స్త్రీలు గర్భనిరోధక మాత్రలు వాడుకున్నట్లయితే వాటిని క్రమం తప్పకుండా మోతాదు ప్రకారం తీసుకోవాలని ప్రముఖ వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు.

గర్భ నిరోధక మాత్రలు వాడుకొన్న 10,000 మంది మహిళలపై ప్రముఖులు పరిశోధన జరిపారు. ఈ మాత్రలు వాడేవారు నిత్యం వాటిని వేసుకోవడం అనవసరం అని భావించడం చేతనో, మరిచిపోవడం చేతనో చాలామంది స్త్రీలు తిరిగి గర్భం ధరించారు. కాబట్టి కుటుంబ నియంత్రణ కోసం గర్భ నిరోధక మాత్రలపై ఆధారపడే స్త్రీలు వాటిని క్రమం తప్పకుండా తీసుకుంటేనే వాటి ఫలితం ఉంటుంది.

-ముద్దా రమణా మూర్తి,
ఎస్ సడ్లపల్లి పోస్టు,
హిందూపురం అనంతపురం జిల్లా.

"ఇవ్వాళ కాలేజీలో మనమ్మాయి వాళ్ళ క్లాస్ మేట్స్ అంతా కలిసికట్టుగా క్లాసులెగ్గొట్టేసి సినిమాకువెళ్ళారట. మనమ్మాయి మాత్రం అక్కడే లైబ్రరీలో కూర్చుని కావాల్సిన పాఠాలు రెఫర్ చేసుకుని తిన్నగా ఇంటికొచ్చేసింది. నిన్న మీరు దండించటం ఎంతోమంచిదయిందిది" భర్తకు వక్కపలుకందిస్తూ అందీసారి.

ఆ సంతోషంలో తనూ కొంచెం పాలు పంచుకున్నాడు లాయర్ కమలాకరరావు.


అమ్మా నాన్నల సంభాషణని వింది ఇంద్రాణి. క్షణాల్లో తల్లిని తానెంత మోసపుచ్చిందీ తలచుకుని లోలోన నవ్వుకుంది.

మరెందుకోగాని మరుక్షణంలోనే చెంప ఛెళ్ళుమన్నట్టయి ఒక్కసారిగా నివ్వెరపోయింది ఇంద్రాణి.

"ఛీ! అబద్ధాల పుట్టా. చేసిన సిగ్గుమాలిన పనికి అయ్యో! తప్పు చేశానే అని చింతించాల్సింది పోయి కన్నవారినే మోసం చేశానని నవ్వుకుంటావా? అబద్ధం? ఒకటి రెండుసార్లు మాత్రమే చెలామణి అవుతుంది. నిజం తెలిసిందంటే నీ పరువు గంగలో కలిసి పోతుంది. ఆ తర్వాత నిన్నెవ్వరూ నమ్మరు. ఇదిగో! ఇకనైనా అబద్ధాలు చెప్పటం మాని జీవితాంతం నిజం చెబుతూ నిండుగా జీవించటం నేర్చుకో అదే చదువుకు పరమార్థం" ఆవేశ పూరితంగా హెచ్చరించింది ఇంద్రాణి అంతరాత్మ.

తప్పు తెలుసుకున్న ఇంద్రాణి నిప్పులా మారి పోవాలనుకుంది, మారిపోయింది కూడా.


యం.సి. శివశంకర శాస్త్రి
డిప్యూటి ఇంజనీర్, డబ్ల్యు - 205
హెచ్.ఎమ్.టి. (పోస్ట్)
హైదరాబాద్ - 500 854.


డి. శ్రీదర్, డి. కొండాపురం, రాయదుర్గం తాలూక, అనంతపురం జిల్లా - 515 865.